# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!



### బుద్ధి తక్కువైనోళ్లే ధరణి వద్దంటరు



ధరణితోని రైతులు చాలా సంతోషంగా ఉన్నారు. ఆన్‌లైన్‌లో భూముల వివరాలు చూసుకుంటున్నాం. ఇంత మంచిగ పని చేసుకుంటున్న ధరణిని ఎత్తివేసి రైతులను వీధి పాలు చేస్తారా. 60 ఏండ్లలో కాంగ్రెస్ పార్టీ రైతులను ము ప్పు తిప్పలు పెట్టింది. అలాంటి తిప్పలు రైతులకు ఉండవద్దని రైతు బాంధవుడు కే సీఆర్ ధరణిని తీసుకువచ్చాడు. గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు యజమానికాలం, అనుభవదారుడి కాలం వంటివి ఉండేవి. కానీ భూమి ఉన్నోళ్లకే ధరణిలో పేరు వచ్చి ఊళ్లల్లో గొడవలు తగ్గినయ్. భూమి యజమాని లేదా కౌలు రైతుకు మాత్రమే కాంగ్రెస్ పార్టీ రైతు బంధు ఇస్తానంటే యజమాని, కౌలు రైతుల మధ్య లొల్లిల్లు షురూ అవుతాయి. అయినా బుద్ధి తక్కువైనోళ్లే గింత మంచి ధరణిని అద్దంటున్నరు. గసోంటోళ్లు మాకెందుకు.

**-శనిగలం లచ్చన్న, రైతు, వెంకటాపూర్(మంథని రూరల్)**

### మళ్లీ రైతులు వలసలు పోవుడే..



కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తే గతంలో లాగా రైతులు ఇతర రాష్ట్రాలకు వలసలు పోవుడే జరుగుతది. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు రైతులు మస్తు పరేషాన్ అయింర్రు. కరంట్ సక్రమంగా ఇవ్వలేదు, లోఓల్టేజీ సమస్యలతో మోటర్లు నడవకుండా ఉండే. కాల్వ నీళ్లు కూడా చివరికి అందేది కాదు. ఆశ పడి పంట వేసి చివరికి పశువులను మేపే పరిస్థితులు ఎక్కడా చూసిన కనిపించేవి. ఎరువులు, విత్తనాల కు క్యూ లైన్ల నిలబడి తెచ్చుకునేది. ధా న్యం అమ్ముకోవడానికి పట్టణాలకు వెళ్లేది. ఇప్పుడు బీ ఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులకు ఏ చిన్న ఇబ్బంది కూడా రాకుండా సీఎం కేసీఆర్ చూస్తున్న డు. రైతులకు పక్షపాతిగా ఉంటూ అన్ని సమస్యలను ఎప్పటికప్పుడు తీర్చుతున్నడు. లాగోడి కి కూడా రైతులు అప్పులు చేయవద్దని రైతు బంధు ద్వారా సా యం అందిస్తుండు. గందకే మల్లా కూడా బీఆర్ఎస్ ప్రభుత్వంకు రైతులం ఓటు వేస్తం. కేసీఆర్‌ను ముఖ్యమంత్రి చేసుకుంటం.

**- గట్టు మహేశ్, రైతు, గుంపుల (ఓదెల)**

### దోచుకొనేందుకే ధరణి వద్దంటున్నరు



కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ధరణి ఫోర్టల్ రద్దు చేసి భూమాత పెడతమంటున్నరంటే ఇగ గ్రామాల్లో భూ పంచాయతీలు షురు చేస్తారన్నట్టే. వాళ్లకు అధికారం అప్పగిస్తే ఎవు సందారులను నట్టేట ముంచుతరు. భూరికార్డులు సరిగా లేకపోతే ప్రభుత్వ సాయం ఎట్ల అందుతది. ఉన్నదాన్ని తేసేసి మరో పోర్టల్ పెడితే ఏం లాభం జరుగుతది. పాత రోజుల కష్టాలు తెచ్చి కాంగ్రెస్ రైతులకు అన్యాయం చేస్తే సహించం. మాకు ధరణితో రంది తీరింది. అయోమయం చేసి ఆగం చేస్తే కాంగ్రెస్‌కు పుట్టగతులు ఉండవ్. ధరణి తొలగించి దోచుకోడానికే భూమాత పోర్టల్ అంటున్నరు. మా భూములు మాయం చేయడానికి కుట్రలు చేస్తున్నరు.

**-ర్యాకం భాస్కర్, రైతు, బాలరాజ్‌పల్లి (జూలపల్లి)**

### ఆఫీసుల చుట్టూ తిరుగుడే..

కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే భూ అక్రమాలకు తెర లేపుతరు. ధరణి తీసేసి భూమాత పెడతామంటున్నరు. రైతులకు కష్టాలు తప్పవూ. పట్టాదారు భూములకు భద్రత కరవు ఏర్పడితది. పాత కాలం భూ



సమస్యలు వచ్చి ఆఫీసుల చుట్టూ తింపుతరు. భూ సమస్యలు పరిష్కరించమంటే పైసలు ఇచ్చుకునుడే. ఒకరి భూమి ఒకరికి మార్చడానికి అవకాశం కల్పిస్తరా. పట్టాదారుకు తెలుపకుండా ఇతరుల పేర్లపై భూరికార్డులు మార్చుతరూ. రికార్డుల్లో నమోదు చేసిన భూములను ఎక్కువ,తక్కువ చేస్తరూ. ధరణి పోర్టల్ ద్వారా మా భూముల వివరాలు ఎప్పటికప్పుడూ ఎక్కడినుంచైనా చూసుకుకోవచ్చు. నా బొటనవేలు ముద్ర వేస్తే తప్ప ఇంకొకరికి బదిలీ చేయరాదు. కాంగ్రెసోళ్ల మాటలు ఎవరు నమ్ముత లేరు. ధరణి తీసేస్తే రైతుల పరిస్థితి ఆధోగతే.

**-కామ రాజు, రైతు, కుమ్మరికుంట (జూలపల్లి)**



### లంచాలు మొదలైతయ్..

ఇప్పుడు ప్రభుత్వం తెచ్చిన ధరణి పోర్టల్ మంచిగున్నది. అందులో వివరాలన్నీ పెట్టిన్రు. నాకు రెండెకరాల భూమి ఉన్నది. వరి, పత్తి సాగు చేసుకుంటున్న. కాంగ్రెస్ వస్తే ధరణి తీసి భూమాత పోర్టల్ పెడితే పరేషానే. మళ్లీ పట్వారీ వ్యవస్థ తీసుకువస్తమంటూ మాట్లాడుతున్నరు. కాంగ్రెస్ పాలనలో పహాణి కోసం మండల ఆఫీస్‌కు పోతే అంచాలు ఇచ్చే పరిస్థితి ఉండేది. పట్వారీలు ఉన్నప్పుడు బ్యాంక్ రుణాలు, పంట నష్టాలు పొందడానికి అధికారుల చుట్టూ తిరిగినమ్. భూమి కొన్న తర్వాత పట్టా చేసుకుని రికార్డులో నమోదు చేసుకోడానికి తిప్పలు పడినమ్. అధికారులకు చేయితడిపినం. తెలంగాణ వచ్చినంక ధరణి పోర్టల్ ద్వారా అన్ని పనులు తొందరగా చేసుకుంటున్నరు. కానీ కాంగ్రెస్ వస్తే లంచాలు మొదలైతయ్.

**-ఆరెపెల్లి అంజయ్య, రైతు, జూలపల్లి (జూలపల్లి)**

# ధరణి ఎత్తేస్తే దగానే

- పాత వ్యవస్థతో అన్నదాతకు తిప్పలే
- భూములకు రక్షణ కరువే
- మళ్లీ లంచగొండులు, దళారులదే రాజ్యం
- కొట్లాటలు, కేసుల చుట్టూ తిరుగుడే
- ధరణి పోర్టల్‌తోనే భూములకు విలువ
- వ్యవసాయ రంగ నిపుణుల అభిప్రాయం
- కాంగ్రెస్ మాటలపై ఆలోచన చేయాలని పిలుపు
- ఆ మోసకారి పార్టీని మేమే రద్దు చేస్తం
- బీఆర్ఎస్‌కే అండగా నిలుస్తం
- స్పష్టం చేసిన అన్నదాతలు

కరీంనగర్, నవంబర్ 28 (కరీంనగర్ ప్రతినిధి) : వ్యవసాయ భూములకు భద్రత కల్పించిన ధరణి పోర్టల్ తీసేస్తే మళ్లీ దగా తప్పదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా భూముల పరిరక్షణకు ఆధునిక టెక్నాలజీ వాడుతూ.. వివాదాలకు తావులేకుండా భూములకు రక్షణ కల్పిస్తున్న నేపథ్యంలో.. ముఖ్యమంత్రి కేసీఆర్ అదే పంథాను అనుసరించారని, ధరణిని తెచ్చి, భూ వివాదాలకు చరమగీతం పాడారని గుర్తు చేస్తున్నారు. నిజాం కాలం నాటి దస్త్రాలను ఆధునీకరించడంతోపాటు డిజిటలైజ్ చేశారని, భూ వివాదాలకు పరిష్కారం చూపారని చెబుతున్నారు. ధరణిలో ఎప్పటికప్పుడు మాడ్యుల్స్ తెస్తున్నారని, చిన్న చిన్న సమస్యలను కూడా అధిగమించి.. పూర్తిస్థాయిలో సేవలు అందిస్తున్నారని చెప్పారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరిస్తూ.. అందుకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అప్‌డేట్ చేస్తూ. కబ్జాలకు గురైన ఎన్నోభూములకు విముక్తి కల్పించి.. అసలైన యజమానులకు న్యాయం చేస్తున్నారంటున్నారు. సమస్య ఏదైనా ఉంటే.. కలెక్టర్ పరిశీలించి పరిష్కరించే అధికారాన్ని కల్పించి, క్షేత్రస్థాయి అధికారులు పొరపాట్లు చేయకుండా ధరణి రూపకల్పన చేశారని స్పష్టం చేస్తున్నారు. ఓవైపు రాష్ట్రంలో అమలవుతున్న ధరణి పోర్టల్‌ను.. వివిధ రాష్ట్రాలు వచ్చి పరిశీలించి, ఇదే విధానాన్ని వివిధ రాష్ట్రాల్లో అమలు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నాయని ప్రశంసిస్తున్నారు. కాంగ్రెస్ రోజుకో తీరు చెబుతున్న మాటలపై ఆలోచన చేయాలని, మోసపోవద్దని సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో ధరణి రద్దు చేస్తామన్న కాంగ్రెస్‌పై అన్నదాతలు భగ్గుమంటున్నారు. ఈ విషయంలో వ్యతిరేకత వస్తున్నా ఏమాత్రం పట్టించుకోకుండా అదే తీరున ఒకరి వెనుక ఒకరు వ్యాఖ్యలు చేయడం చూస్తే రైతులను దగా చేసే పెద్ద కుట్ర దాగి ఉన్నదని మండిపడుతున్నారు. యాభై ఎనిమిదేండ్ల సమైక్య పాలనలో నలభై రెండేండ్లు కాంగ్రెస్, పదాహారేండ్లు టీడీపీ పాలన చేసినా.. ఏనాడూ తమ బాధలు పట్టించుకోలేదని గుర్తు చేస్తున్నారు. తమను ఆదుకునే దిశగా ఎన్నడూ కనీస చర్యలు తీసుకోలేదని, మళ్లీ ఇప్పుడు వచ్చి అరిగోస పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని వాపోతున్నారు. ధరణి తీసేస్తే మళ్లీ పాత రోజులు వస్తాయని, భూమలకు రక్షణ లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మళ్లీ పట్వారీలు, వీఆర్‌వోలు వస్తారని, లంచగొండులు, పైరవీకారులు రాజ్యమేలుతారని, ఇక పైసలేనిదే ఏ పనికాదని, కొట్లాటలు మొదలవుతాయని భయపడుతున్నారు. అందుకే కాంగ్రెస్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ రానివ్వమని, తమను కాపాడుతున్న కేసీఆర్‌కే ఓటేసి గెలిపించుకుంటామని చెబుతున్నారు.

### భూముల రేట్లు పడిపోతయ్..

కాంగ్రెస్ ప్రభుత్వం గనుక మల్లా వస్తే భూముల రేట్లు అమాంతం పడిపోతయి. ఎందకంటే 3గంటల కరంట్ అంటుర్రు, 10హెచ్‌పీ మోటర్లు పెట్టాలంటున్రు. వీటితో ఏవుసం ఏమాత్రం ముందుకు పోదు. భూములు పడావు పడుడే. గందుకే భూముల రేట్లు మల్లా పడిపోయి రైతులు వలసలు పోవాల్సి వస్తది. గతంలో కాంగ్రెస్ పాలనను చూసినం, రైతులకు అన్ని కష్టాలే. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చినంకనే పంటలు సంతోషంగా పండించుకుంటున్నం. సీఎం కేసీఆర్ రైతులకు ఏ బాధ రాకుండా మంచిగ చూసుకుంటుండు. గతంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణ రైతుల ధాన్యం కొనమంటే కేసీఆరే ధాన్యాన్ని కొనిపిచ్చి రైతులకు అండగా నిలిచిండు. రైతు బంధు, బీమా పెట్టిండు. కరంట్, నీళ్లు ఇత్తండు. అన్ని మంచిగ చేత్తుండు కాబట్టి మల్లా గూడా కేసీఆర్ సారునే ముఖ్యమంత్రి అయ్యేట్లు రైతులం కారు గుర్తుకు ఓట్లు వేస్తం.

**- బండి సమ్మయ్య, రైతు, గుంపుల (ఓదెల)**



### ఆఫీసుల సుట్టూ తిరిగే బాధ తప్పింది..

గతంలో నాలాంటి రైతులు వేరే రైతుకు భూమి అమ్మిన, కొన్న కూడా వీఆర్‌వోల, గిరిదవర్ల చుట్టూ



తిరిగి తిరిగి నానా ఇబ్బందులు పడేటో ళ్లం. ఈ కాగితం లేదంటే ఆ కాగితం లేదు అని పట్టా చేయడానికి ఎన్నో సాకులు చెప్పేటోళ్లు. అన్ని కష్టాలు అనుభవించి పట్టా చేసుకున్నా రికార్డుల్లో ఏదో ఒక్క తప్పు ఉండేది, దాన్ని చేసుకోవడానికి కార్యాలయాల చుట్టూ మళ్లీ తిరుగుతూ ఇబ్బందులు పడేటోళ్లం. ధరణి అచ్చినప్పటి నుంచి భూముల రిజిస్ట్రేషన్లు అల్కగ అవుతున్నయ్. మీసేవకు పోయి కాగితాలు ఇత్తే నమోదు చేసి తేదీ చెబుతున్నరు. ఆ రోజు తహసీల్ ఆఫీసుకు పోతే పావు గంటలోనే రిజిస్ట్రేషన్ జెత్తున్నరు. భూముల రికార్డులు భద్రంగా ఉన్నయ్. సెల్‌ఫోన్లనే వివరాలు చూసుకోవచ్చు. ఆఫీసుల చుట్టూ తిరిగే బాధ తప్పి పోయింది.

**-గూడ మల్లన్న, రైతు (మంథని)**

### ధరణితో కబ్జా పెట్టే అవకాశం ఉండదు

ధరణి పోర్టల్‌తో రైతుల భూములకు భద్రంగా ఉంటుంది. ఎందుకంటే ఒక్కసారి రైతు పేరు మీద ధరణిలో ఎక్కితే.. సర్వాధికారం ఆ



రైతుకే ఉంటుంది. ఇంకొకరు రిజిస్ట్రేషన్ చేయించుకునే వీలు ఉండదు. ఆ రై తు స్వయంగా వచ్చి బొటనవేలు పెడితేనే ఇంకొకరి పేరు మీదకు మార్చుకోవచ్చు. అంతే తప్పితే భూములు తప్పుడు రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం ఎవరికి ఉండదు. అంతెందుకు మా భూమి మా నాన్న పేరు మీద ఉంది. దురదృష్టవశాత్తు చనిపోయారు. నా పేరు మీదకు మార్చుకుందామంటే నా పేరు ఎక్కుత లేదు. గింత మంచి పద్ధతిని కాంగ్రెస్ నాయకులు ఎత్తంతమంటున్నరు. అయినా వాళ్లు అధికారంలోకి రానేరారు. కానీ ఎన్నికల ముంగట రైతులను ఆగం జేత్తున్నరు.

**- పొనుగోటి శ్రీనివాసరావు, లక్ష్మీపురం (14వ డివిజన్)**



### ధరణి పోతే గిరగిర తిరుగుడే

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ధరణి పోర్టల్ ద్వారా రైతుల భూములకు భరోసా ఏర్పడింది. కాంగ్రెసోళ్లు ధరణిని తీసేస్తామంటున్నారు. తప్పిపోయి కాంగ్రెస్ వచ్చి ధరణిని తీసేస్తే ప్రభుత్వ కార్యాలయాలను చుట్టూ గిరగిర తిరుగుడే ఉంటుంది. ఇంకేముంది దళారులు రాజ్యమేలుతరు. పట్వారీ వ్యవస్థతో రైతులు అరిగోస పడ్డ సంగతి మనందరీకి తెలిసిందే. మళ్లీ అదే పాత పద్ధతిని కాంగ్రెస్ తీసుకోస్తామంటే ఎట్ల. కబ్జా కాలంలో ఒకరు, పట్టా కాలంలో మరొకరిని చేర్చి అధికారులు రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తరు. తెలంగాణ ప్రభుత్వం తెచ్చిన ధరణి పోర్టల్‌తో మా భూములు మా చేతుల్లోనే ఉంటున్నాయి. మా ప్రమేయం లేనిదే ఇంచు భూమి కుడా లాక్కునే పరిస్థితి ఉండదు. ఇంత మంచి ధరణిని తీసి వేయాల్సిన పనేముంది. ధరణిని తీసేయాలని ఒక్క రైతు కూడా కోరుకోవడం లేదు. కాంగ్రెస్‌కు ఓటేస్తే రైతులు ఇబ్బందులు పడాల్సిందే.

**-ఒజ్జ సంజీవ్ రైతు సుల్తానాబాద్**